


నిర్మల్‌చైన్‌గేట్ : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్, నాయకులు



మామడ : పొన్కల్‌లో ఓటు అభ్యర్థిస్తున్న అల్లోల దివ్యారెడ్డి



నిర్మల్‌టౌన్ : బంగల్‌పేట్‌లో ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, నాయకులు

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- మూడోసారి హ్యాట్రిక్ మాదే
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- లక్ష్మణచాందలో ప్రచారం

లక్ష్మణచాంద, నవంబర్ 25 : బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధిని చూసి తమకు తిరిగి తమకు పట్టం కట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బోరిగాం, బోరిగాం తాండ, వడ్డెపల్లి, కాచిగూడ, నర్సాపూర్ (డబ్ల్యూ), బాబాపూర్, కంజర్, తిర్‌పెల్లి, చింతల్ చాంద, చామన్‌పెల్లి, లక్ష్మణచాంద, పొట్టపెల్లి(కే) గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మంత్రికి మహిళలు హారతి పట్టి విజయతిలకం దిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ సహకారంతో నిర్మల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నిర్మల్‌జిల్లా ఏర్పాటు చేసిన ఘనత తమదేనని తెలిపారు. నిర్మల్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. మతం పేరు చెప్పి ఓట్లు అడుక్కునే బీజేపీ వారు నిర్మల్ నియోజకవర్గంలో ఒక్క గుడైనా కట్టారా అని ప్రశ్నించారు. నిర్మల్ నియోజకవర్గంలో ఏడు వందలకు పైగా గుడులు నిర్మించినంత ఘనత తమదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో రైతులు పడ్డ కష్టాలను ఇప్పటికీ మరిచిపోవడం లేదన్నారు. అవే కరెంటు కష్టాలు తరిగి తెస్తామని కాంగ్రెస్ వారు చెబుతున్నారని, వారికి రైతులు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సిరాజొద్దీన్, కోఆప్షన్ మాజీ సభ్యుడు జహీరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.


**నిర్మల్‌లో నేతల ప్రచారం..**

నిర్మల్ టౌన్, నవంబర్ 25 : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా నిర్మల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, సోషల్ మీడియా నిర్వాహకులు, మైనార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవార్‌పేట్, బంగల్‌పేట్, బాలాజీవాడ, పాత మార్కెట్, తదితర కాలనీలో బీఆర్ఎస్ నేతలు బీఆర్ఎస్ మ్యాని ఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కురన్నాపేట్, వెంకటాద్రిపేట్ కాలనీలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ ప్రచారం నిర్వహించారు. బాగులవాడలో అల్లోల కోడలు దివ్యారెడ్డి, పాత మార్కెట్‌లో సోషల్ మీడియా నిర్వాహకులు రిజ్వాన్, బోయవాడలో రైతు బంధు సమితి పట్టణ కన్వీనర్ ధర్మాజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మారుగొండ రాము, నాయకులు ధర్మాజీ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 25 : నిర్మల్ ఎమ్మెల్యేగా ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని నాయకులు 25, 27, తదితర వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు ఎడిపెల్లి నరేందర్, రఫూ, బీఆర్ఎస్ పట్టణ మైనార్టి సంయుక్త కార్యదర్శి జావిద్, మజర్ కార్యకర్తలు ఉన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

మామడ, నవంబర్ 25 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కోడలు అల్లోల దివ్యారెడ్డి, కూతురు పల్లవి పేర్కొన్నారు. పొన్కల్ గ్రామంలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండే మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మరోసారి గెలిపించాలని కోరారు. కాగా కొరిటికల్ గ్రామంలో బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు ఎలూరి రమేశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సోషల్ మీడియా మండల కన్వీనర్ మేక రఘు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అక్కెనపెల్లి శ్రీనివాస్, నాయకులు యూ రాజ సాగర్, మద్దుల రవి, రత్నయ్య ఉన్నారు.



సోన్ : ప్రచారం చేస్తున్న నాయకులు

**సోన్‌లో..**

సోన్, నవంబర్ 25 : సోన్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వినోద్, ఉప సర్పంచ్ రాజేశ్వర్, నాయకులు దాసరి శ్రీనివాస్, డాక్టర్ జగన్, శ్రీనివాస్, ప్రదీప్, ఆరె రాము, శానం గంగాధర్, కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు. పాక్‌పట్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ యువ నాయకుడు అల్లోల గౌతంరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ యువజన సంఘానికి చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. పాక్‌పట్ల, వెంగ్వాపేట్ గ్రామానికి బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు గంగారెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.


**అల్లోలను గెలిపించండి**

దిలావర్‌పూర్, నవంబర్ 25 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా కాల్వతండా, న్యూ లోలం, సిర్గాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు రాథోడ్ బాబురావు, గంగారెడ్డి కృష్ణ, స్వామి గౌడ్ గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

**టెంబుర్నిలో..**

నర్సాపూర్(జీ), నవంబర్ 25 : నర్సాపూర్ మండలంలోని టెంబుర్ని సర్పంచ్ సిరిపల్లి దత్తు మండల ఇన్‌చార్జి రంజిత్‌రెడ్డి సమక్షంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. చేరారు. నాయకులు యాటకారి రది, గంగయ్య, తాండ్ర నర్సయ్య, యాటకారి భోజన్న పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక మహోత్సవ్



కార్తీక మహోత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 25: నిర్మల్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక మహోత్సవ్ వేడుకలు నిర్వహించినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వీ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివకేశవుల చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. విద్యార్థులు పార్వతీ పరమేశ్వరుల వేషధారణతో కార్తీక మాస మహత్యం నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు

## ఆర్జీయూకేటీలో విద్యార్థులకు దిశానిర్దేశం

బాసర, నవంబర్ 25 : ఆర్జీయూకేటీలో బాసరలో శనివారం ఇంజినీరింగ్ విద్యార్థులకు నేషనల్ సర్వీస్ స్కీమ్, కలాం ఇనిస్టిట్యూషన్స్ ఆఫ్ యూత్ ఎక్సలెంట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కెరియర్ ఇన్హాన్స్మెంట్ ప్రోగ్రాంను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీవో పూర్వ చైర్మన్, రక్షణ శాఖ సలహాదారులు డాక్టర్ జీ సతీశ్‌రెడ్డి, పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వీసీ వెంకటరమణారెడ్డి, డైరెక్టర్ సతీశ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాకేష్‌రెడ్డి, ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ విజయ్‌కుమార్, డా. రమాదేవి, డా. రామారావు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసిన ఉద్యోగులు

నిర్మల్ టౌన్, నవంబర్ 25 : ఆర్డీవో కార్యాలయానికి శనివారం బ్యాలెట్లు ఓట్లు వేసుకునేందుకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చారు. మొత్తం 1040 మంది నిర్మల్ నియోజకవర్గం నుంచి దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ఉద్యోగులతో కిటకిటలా డింది. చాలా మంది పేర్లు పోస్టల్ బ్యాలెట్ పేపర్లో లేకపోవడంతో వెంటనే స్పందించిన అధికారులు సంబందిత అధికారులతో మాట్లాడి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు పొందేందుకు తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

## బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నిర్మల్ టౌన్, నవంబర్ 25 : ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నిర్మల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రత్నకల్యాణి పేర్కొన్నారు. ఈనెల 30న జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో సంబంధిత కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఓటర్లకు ఓటింగ్ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు నెలకొల్పేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

ఖానాపూర్, నవంబర్ 25 : ఖానాపూర్‌లో జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఖానాపూర్, కడెం, పెంబి మండలాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నియోజకవర్గ బీఆర్ఎస్ నేత బక్కశెట్టి కిశోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఖానాపూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లా డారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిం చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**సభకు తరలిరండి..**

పెంబి, నవంబర్ 25 : ఖానాపూర్‌లో ఆదివారం జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి రైతులు, ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, జడ్పీటీసీ జానుబాయి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశమై మాట్లాడారు. ఈ నెల 30న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భుక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, నాయకులు భూక్యా గోవింద్, గాండ్ల శంకర్, నర్సరెడ్డి, రాజేందర్, విలాస్, సుధాకర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.